కథానిక:

పాపపరిహారార్థం

శ్రీ యస. లక్ష్మీనరసింహాచార్య

పాతిక ఏళ్ల క్రిందట కట్టు బట్టలతో ఆ ఊరు వచ్చి, ఉప్పు, చింతపండు, పసుపు, మిరపకాయలు, సూసె, ఊరుపిండి వడియాలు—అమ్ముకునే సూర్నారాయణ, ఈ రోజున ఆ ఊరికి ఒక లక్షాధికారై పెద్ద మేడ కట్టించి, ఊరికి పలుకుబడి దారుడై 'సూర్యనారాయణ శెట్టి' అయి కూర్చున్నాడంటే, అతని అదృష్టం ఎంతవరకూ పెరిగిత్తిందో - మనం కొద్దిసేపట్లో యోచించగలం

యుద్ధకాలంలో మిలిటరీ సామాను దొంగతనంగా కొని, దొంగపద్దులుకొని, తాకట్టుపద్దులు ఎగగొట్టి, ముఖ్యంగా, నల్లబజారు వ్యాపారంచేసి, వాడి బుజ్జ వీడికి, వీడిబుజ్జి వాడికి మార్చి, ఎలాగైనా కోమటి బిడ్డగనక, గిరున పదెళ్లు తిరగకుండా, ఐశ్వర్యాన్ని అనుభవించ గలుగుతున్నాడు అతనిలో ముఖ్యమైన సంగతి ఏమిటిఅంటే, డబ్బు లేనప్పుడు ఎంగిలిచేత్తో కాకిని కొట్టేవాడుకాదు ఇప్పుడూ అంతే! అంతటి లోభత్వం రెయ్యబట్టే, 'ఈ నాడు శెట్టి అంతటి గొప్పవాడు కాగల్గివాడు'— అని, అనడంలో ఆశ్చర్యం లేదు

ఇప్పుడు సూర్యనారాయణ శెట్టి దొక్క పెద్దషాపు టోకు వ్యాపారమేగాని చిల్లర వ్యాపారం నడపడు అంతా నల్లబజారు వ్యాపారమే! ఉద్యోగుల నోళ్లన్నీ సంచిట్టుతో బంద్! అందరికీ నల్లబజారు మామూళ్లే! చిన్న బంట్రోతుదగ్గరనుండి తాసిల్దారువరకూ,— పోలీసు సూపరింటెండెంటు వరకూ,—సూర్యనారాయణ శెట్టి లంచాలు మామూళ్ళగా యిచ్చి, వాళ్ళనోళ్లు కడుతున్నాడనడంలో అతిశయోక్తిలేదు అందువల్ల, అతని వ్యాపారం నిర్విఘ్నంగా సాగడానికి, అతడు ఐశ్వర్యవంతుడు కావడానికి, అడ్డులేకుండా పోతూవుంది

రేషనింగు ఆఫీసరు ధర్మారావు వస్తున్నాడనీ, పాతవానికి ట్రాన్సుఫర్ అయినదనీ అందరకూ తెలిసింది క్రొత్తవాడు, తను ఏమాత్రం లంచం పుచ్చుకోడనీ, ఖచ్చితంగా పనిచేస్తాడనీ, డబ్బుకి తగినట్లు కరకట్టు మనిషని అందుకు కర్కోటకుడని ప్రజలు ఘోషించారు ఈ వార్త విన్న సూర్యనారాయణశెట్టి గుండెలు, పీచు పీచుమన్నాయి చీకా అవర్డాలో వేసినవి, 100 బస్తాల ధాన్యమే అయినా, యింటిలో పడి మూల్గుతున్నవి, 1,000 బస్తాల ధాన్యం తన లంచం ప్రభావంవలన, పాత ఉద్యోగస్తుని నోరు కట్టి, తనిఖీ చేసే అవకాశాన్ని యివ్వలేదు శెట్టి కాని, 'క్రొత్తవాడు! ఏమో! ఏమంటాడో?'—అని, శెట్టి గుండెలు గుభేలుమన్నాయి క్రొత్త ఆఫీసరైన ధర్మారావు వచ్చి, రెండు నెలలు అయినా, అతని గాలి మన సూర్యనారాయణ శెట్టికి ఏమీ తగలనందున, తన వ్యాపారం నిరాఘాటంగా సాగించవచ్చు ననుకున్నాడు,

15 పంచదార బస్తాలకు పర్మిటు వ్రాయించి, 50 బస్తాలు, లారీలమీద వేసుకొని, అర్ధరాత్రిలో, శెట్టి, అతని బృందం వస్తున్నారు ఎదురుగుండా ధర్మారావు కేంపునుండి, కారులో వస్తూ,—దారిలో తనకు ఎదురైన లారీలను ఆపమన్నాడు లారీలు తనిఖీ చెయ్యబడ్డాయి 50 పంచదారబస్తాలు! ఒకటి కాదు, రెండుకాదు!

"పర్మిట్ చూపించ?" మని - అడిగాడు అధికారి

"అదా, అదా అండి మా శెట్టిగారి దగ్గరవుంది"—అన్నాడు గుమస్తా నీళ్ళు నములుతూ

"మీ శెట్టిని తీసుకురావయ్యా?"—అరిచాడు

"ఆయన పనుకున్నారండీ"

"షటప్, నాన్సెన్సు! చెకింగుకి ఆఫీసరు వస్తే, మాట్లాడ్డం తెలీదా? పోవయ్యా మీ శెట్టిని తీసుకురా?"అని—గర్జించాడు ధర్మారావు.

ప్రక్కనుండే పొంచుండి వింటున్న సూర్యనారాయణశెట్టి, యింక లాభంలేదనుకొని, ధర్మారావుముందు తనపద్ధతి నంతా ఏకరవుపెట్టి, ఆఫీసరు మామూలంటూ, 500/రు అతని చేతి కందించాడు. ధర్మారావుకికోపం ఎక్కువైంది. నోట్లకట్టను విసిరికొట్టి,—"నేనేం, లంచగొట్టు ననుకున్నావా? నీ డబ్బు నువ్వు పట్టుకొని, స్టేషనుకు లారీలు నడిపించు," అన్నాడు తన అధికారాన్ని వినియోగిస్తూ

ధర్మారావుని సూర్యనారాయణ శెట్టి, కాళ్లావేళ్లా పడి బ్రతిమాలాడు ఆఖరికి ఒక సంచి, 1,000/రు అతని చేతికిచ్చాడు ఆఫీసరు అందుకు మండిపడి, "నువ్వు లక్షరూపాయలిచ్చినా వదులుతా ననుకున్నావా? న్యాయంకోసం ప్రాణాన్నయినా యిస్తాను ఇది నా ఉద్యోగధర్మం"- అన్నాడు ధర్మారావు

"అంతా తమలాగే అంటే, దేశం ఎంత బాగుపడుతుంది!" కొద్దినిముషాలు మౌనంగా వుండి, వెనక్కి ఒక అడుగు వేసి, పిడికిడి ఝుడిపిస్తూ,—". ఆఖరి మాట మీకు డబ్బు కావలిస్తే, ఇది తీసుకొని మీ దారిని వెళ్లండి. లేదా! మరి మీరు ఇంటికి వెళ్లలేరు"—అన్నాడు శెట్టి ధైర్యంగా

అధికారి హుంకరించాడు శెట్టికనుసైగతో, వెంటనే ధర్మారావువెనుకనుండి కఱ్ఱలు ధర్మారావు తలమీద పడ్డాయి స్పృహతప్పి పడిపోయాడు అతన్ని యీ లోకంనుండి పంపించాడు శెట్టి కారు డ్రైవరు నోరు సంచికట్టుతో బంద్!

మర్నాడు ఊరంతా గుప్పుమంది "మహారాజులాంటి మనిషి న్యాయమైన ఉద్యోగి, ఈ రోజుల్లో దొరుకుతారా? అలాంటి వాడ్ని రాత్రిదొంగలు కొట్టి పడేశారు"—అని

సూర్యనారాయణశెట్టి చందాలు ఎత్తి, అతని కుటుంబానికి పంపేడు సానుభూతిగా! లంచగొండిఆఫీసర్లు (ధర్మ

నారసింహ లేహ్యము

బంగారు చేర్పబడినది మేహము, నిక్కాక, నిస్సత్తువ శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు 3-4-0 పోస్టేజి 10 అ

పి సి ఏ & కంపెని 'ఆయుర్వేదసమాజం'

పెరిదేపి-నెల్లూరు జిల్లా

అదీ - ఇదీ

(7-వ పేజీ తరువాయి)

'విజా' సులభంగానే లభించినట్లు కనపడుతుంది. బ్రిటన్ చేసిన ఈ ఉపకారాలకు ఉత్సాహం కనబరచకపోతే చైనావారు కృతఘ్నులు

"గత జనవరిలో, బేషరతుగా యుద్ధ విరమణ జరిగి తదనంతరం కొరియా సమస్య సంప్రతింపులద్వారా పరిష్కారం కావాలని ఐక్యరాజ్యసమితి ఒక తీర్మానం చేసింది ఇవి తిరుగులేని ఆదేశమన్న భావం అధికారప్రకటలలో సూచితం కాలేదు అందుచేత, తాత్కాలిక యుద్ధవిరమణ జరిగి తదనంతరం సప్తరాజ్య సమావేశం జరగాలని చైనా ప్రతిసూచన చేసింది దూరప్రాచ్య సమస్యలన్నిటి పరిష్కారానికి గల మరతులేవో, ఏధోరణిలో చర్చలు జరగాలో చౌఎన్‌లాయ్ ప్రకటనలు విస్పష్టంచేశాయి. "చైనా ఇంతకంటె రాజీ వైఖరి ఎలా అవలంబించగలదో తెలియకుండాఉన్నది" అని జనవరి 27 న మాపత్రిక (న్యూస్టేట్స్‌మన్) అన్నది ఇదిప్రతి సూచనే గాని ఐక్యరాజ్యసూచన నిరాకరణ కాదని నెహ్రూ మొదలైన వారు ఎంత చెప్పినప్పటికీ, అమెరికా ప్రభుత్వం మొదలైనవి (బ్రిటిషు ప్రభుత్వంతోసహా) చైనా సూచనను తృణీకరించి 12 అరబ్బు ఆసియా దేశాల శాంతియత్నాలను తోసిరాజని చైనాను దురాక్రమణదారుగా ప్రకటించ డానికి ఉపక్రమించాయి"

హాలండుఅగచాట్లు

మొదటిసారి ఐసెన్ హోవర్ (అట్లాంటిక్ రాజ్యాల సర్వసేనాని) పశ్చిమయూరప్ పర్యటించిన ఫలితంగా (గత) జనవరిలో డచ్చి ప్రభుత్వం పతనమయింది అంతులేని చర్చల అనంతరం పాతప్రధాని డా విల్లెమ్ డ్రీస్‌తోనే అదేమాదిరి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది ఆర్థిక, రక్షణ శాఖలు "దివాలా" తీయకుండా చూడ డానికి డ్రీస్ ప్రభృతులు అతి ధైర్యంతో కృషి సాగించారు

ప్రాచ్యంలో తన సామ్రాజ్యాన్నీ, యూరప్‌లో యుద్ధానికిపూర్వం తనకుండిన వర్తకాన్నీ కోల్పోయిన హాలండు దాదాపు దివాలా తీసింది. కిందటి వారం నుంచీ పశ్చిమ యూరపుదేశాలకున్న బాకీలను (హాలండు) చాలావరకు బంగారంతోనూ, డాలర్లతోనూ చెల్లించవలసిన పరిస్థితి ఏర్పడింది ఈ రిజర్వులు చాలా పలచబడి పోయాయి డచ్చిప్రజల కొనుగోలు శక్తిని తగ్గించే ఉద్దేశంతో (డచ్చి) ప్రభుత్వం తీవ్రమైన ద్రవ్యోల్బణ నిరోధ పథకం అమలు చేసింది దీనితోబాటు 4 ఏళ్ల కాలంలో 1, 57, 89, 50, 000 డాలర్ల ఖర్చుతో యుద్ధప్రయత్నాలు తయారు చేసి సాధ్యమైనంత ద్రవ్యాన్ని చలామణీలోనుంచి తీసివేయ జూస్తున్నది

ఇండొనీషియాలో యుద్ధం చేసిన సైనికులను సైతం సైనికాధికారులు యుద్ధ శిక్షణకు పిలిచారు వీరిలో 5, 600 మంది సైనిక అభ్యాసప్రదర్శనలలో పాల్గొన్నారు ఈ ప్రదర్శనలు కేవలం హాస్యాస్పదంగా పరిణమించాయి "శత్రు" విమానాలు దాడిచేస్తుంటే ఈ సైనికులు పత్రికలు చదువుకుంటూ యుద్ధరంగంలో నిలబడ్డారు మర తుపాకుల కాల్పులు జరుగుతున్నట్టు నటించే సమయంలో నిశ్చింతగా వాటి ముందుగా నడుచుకుంటూ వెళ్లారు వీరు వెకిలిచేష్టలు చేసి, ప్రదర్శనలు చూడ వచ్చిన ప్రజలకు జుగుప్స కలిగించారు ప్రదర్శనలు ఆకస్మికంగా ఆపు చేయబడ్డాయి ఇకముందు జరిగే అభ్యాసాలు చిన్న చిన్న సైనిక ముఠాలతో జరగుతాయని ప్రకటించ బడింది

—మే 21 "న్యూస్‌వీక్"

ఫ్రాన్సులో పన్నులు

ఫ్రాన్సులో—ఆమాటకు వస్తే ఇటలీలో కూడా—ప్రజలు కట్టే పన్నులు, అమెరికనులు కట్టే పన్నుల కెక్కుడా చాలవని ఒక అపోహ ఉన్నది దేశీయాదాయం దృష్ట్యా చూస్తే ఇది నిజం కాదు మైకేల్ హోఫ్మన్ లెక్కలప్రకారం అమెరికాలోని దేశీయాదాయంలో నూటికి 26 వంతులూ, ఫ్రాన్సులోని దేశీయాదాయంలో నూటికి 32 వంతులూ ఏదో పన్నురూపేణా చెల్లించ బడుతోంది ఈసంఖ్య యుద్ధానికి పూర్వం 25 ఉండేది యుద్ధానంతరం 20, 25 మధ్యగా ఉన్నట్టు ఇ సి ఏ లెక్కలు తెలిపాయి

ఫ్రెంచివిధానంలో ఉన్న చిక్కేమంటే అది కొన్ని తరగతులమీద భారంవేసి ఇతర తరగతులను తేలికలో పోనిస్తుంది. 1947 లో జీతాలమీద జీవించేవారు నూరింట 70 వంతుల పన్ను కట్టినట్టు తెలుస్తుంది వ్యాపారసంస్థలు కట్టిన పన్ను ఒక లెక్కలోది కాదని ఇ సి ఏ వారు తెలిపారు పన్నులో చాలా ఎక్కువభాగం పరోక్షపన్ను ఈవిధానంలో పొదుపుగా ఉండేవారూ, న్యాయస్థులూ, బీదవారూ బాధపడినట్లు కనిపిస్తుంది

—మే 13 "న్యూయార్క్ టైమ్స్" సంపాదకీయం.

రష్యా శాస్త్రవిజ్ఞానాలు

("సైంటిస్ట్ ఇన్ రష్యా" అనే గ్రంథాన్ని రచించిన) ప్రొఫెసర్ ఆష్బి రష్యా వ్యామోహి అయిన కమ్యూనిస్టు కాదన్నది స్పష్టం అందుచేత రష్యాలోని యథార్థ విషయాలను గురించి ఆయన చేసిన ప్రశంసలకు మరింత ప్రాముఖ్యం ఉంటుంది.

" సామాన్య ప్రజలలో శాస్త్రవిషయాలందు ఆసక్తి ఉండడమనేది రష్యాలో ఉన్నంతగా ప్రపంచంలో ఎక్కడా, ఆఖరుకు అమెరికాలో కూడా లేదు పత్రికలూ, పుస్తకాలూ, ఉపన్యాసాలూ, సినిమా చిత్రాలూ, పార్కులలోను, మ్యూజియములలోనూ ప్రదర్శనలూ, శాస్త్రవేత్తల గౌరవార్థం గాని, వారి పరిశోధనల గౌరవార్థం గాని తరుచుగా జరిగే వేడుకలూ మొదలైనవాటివల్ల ప్రజలకు శాస్త్రవిజ్ఞానం అందుతూ ఉంటుంది. మాస్కో విద్యార్థులకోరకు ఏటా శాస్త్ర పోటీలు జరుపుతారు టెన్నిస్ ఆటల పోటీలోలాగా ఒక్కొక్కరు ఒక్కొక్కర్ని ఓడిస్తూ, గెలిచినవారిలో మళ్లీ పోటీ

రావు (కిందివారు) 'పీడ వదిలింది' అనుకున్నారు ఈ రోజుల్లో, నూటికి ఎక్కడో ఒక్కడు చొప్పున, న్యాయంకోసం ఉద్యోగ ధర్మాన్ని నెరవేర్చిన ఉద్యోగులు సహజంగా ధర్మారావు గురించి విచార సానుభూతి తెల్పారు "అదే అతని ఆత్మకు శాంతి"—అన్నారు న్యాయమంటే ఏమిటో అనుభవంలోనున్న కొందరు ఉద్యోగులు.

సాయంత్రం శెట్టి, మీటింగులో, అంతటి గొప్ప న్యాయ ఉద్యోగ ధర్మపరిపాలకుడు అకస్మాత్తుగా పోవడం,—తన వంటి న్యాయమైన వ్యాపారస్థులకు దెబ్బ! అన్నాడు న్యాయవంతులైన ధర్మారావు గారు, మాబోటి న్యాయాన్యాయ విచక్షణ తెలియని మాకు న్యాయాన్నిచ్చేందుకైనా మేము నోచుకోలేదు

ఎలాగూ లంచానికి యివ్వ నుద్దేశించిన వెయ్యి రూపాయల్లోనూ, శెట్టి తన నిధి క్రింద 500/ రు వాళ్లకు విరాళ మిచ్చాడు మిగతా, 500/ రు కాశీకని వుంచాడు పాప పరిహారార్థం! ★